ఘనంగా ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవాలు

రసూల్‌పురా: కంటోన్మెంట్‌లో ప్రసిద్ధి చెందిన రసూల్‌పురా గన్‌బజార్ ముత్యాలమ్మ ఆలయం 13వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ హనుమద్ పీఠాధిపతి దుర్గా ప్రసాద్ స్వామిజీ ఆధ్వర్యంలో ఆలయంలో చండీ హోమం, అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేశ్, మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్. శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహేశ్, ప్రభాకర్, బి. లక్ష్మణ్, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ స్తంభాన్ని ఢీకొన్న జీప్

సనత్‌నగర్: కరెంట్ స్తంభాన్ని థార్ జీప్ ఢీకొన్న సంఘటన ఎస్ఆర్‌నగర్‌లో జరిగింది. ఎస్ఆర్‌నగర్‌లో ఉమేష్‌చంద్ర చౌరస్తా వైపు నుంచి బల్కంపేట వైపు వెళ్తూ డీసీసీబీ బ్యాంక్ వద్ద శుక్రవారం తెల్లవారు జామున ఒక్కసారిగా డివైటర్‌పై థార్ జీప్ దూసుకెళ్లి కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో స్తంభం విరిగిపోయింది. జీప్ నడిపిన వ్యక్తి సైంటిఫిక్ కాలనీకి చెందిన 20 ఏళ్ల విజయ్‌కుమార్ అని, నిద్ర మత్తులో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. సంఘటన స్థలం వద్ద ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

లాలాపేట: తార్నాకలోని తెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వంజరి భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జంటనగరాలతో పాటు జిల్లాల నుంచి దాదాపు 1000 మందికి పైగా సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందరభంగా సమావేశంలో సంఘం ద్వారా దాదాపు 250 మంది విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు మరో 200 మంది వృద్ధ మహిళలకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, ముఖ్య సలహాదారు స్వాల్వేరు ముత్తయ్య, భానుక ఆంజనేయులు, కాలేరు విశ్వనాథం, కరిపె ప్రవీణ్, రాజు తదితరులున్నారు.

ఉత్తమ ఎమ్మార్వోగా భీమయ్యగౌడ్



అవార్డు అందుకుంటున్న మారేడుపల్లి తహసీల్దార్

అడ్డగుట్ట: మారేడుపల్లి మండల కార్యాలయం తహసీల్దార్ భీమయ్యగౌడ్ ఉత్తమ ఎమ్మార్వో అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హైద్రాబాద్‌లోని కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన చేతుల మీదుగా ఈ అవార్డును ఎమ్మార్వో అందుకున్నారు.

9 నుంచి డిగ్రీ వన్‌టైం ఛాన్స్ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: వచ్చే నెల 9 నుంచి డిగ్రీ వన్ టైం ఛాన్స్ పరీక్షలు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. ఓయూ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో 2000 నుంచి 2015 వరకు వివిధ డిగ్రీ (3 సం. సెమిస్టర్ పరీక్షలు) కోర్సుల్లో చదివి ఫెయిలైన విద్యార్థులు వన్‌టైం ఛాన్స్ పరీక్షకు అర్హులు. ఇదిలా ఉండగా వివిధ డిగ్రీ కోర్సుల్లో తప్పిన పూర్వవిద్యార్థులకు పరీక్ష రాసుకునేందుకు జూన్‌లో ప్రకటన విడుదల చేశారు. అయితే జులైలోనే చదివేందుకు సమయం సరిపోదనే కారణంతో అనేక మంది ఫీజులు చెల్లించలేదు. కానీ పరీక్షలను జులైలో కాకుండా సెప్టెంబరులో నిర్వహిస్తామని పేర్కొనడంతో పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని పలువురు విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈవిషయాన్ని అధికారుల దృష్టికి తీసుకపోగా ఓయూ క్యాంపస్ ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో వన్‌టైం ఛాన్స్‌కు ఫీజులు చెల్లించవచ్చు అని కంట్రోలర్ ప్రొ.శశికాంత్ తెలిపారు.

ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించండి

ఉస్మానియా యూనివర్సిటీ: నేషనల్ లా యూనివర్సిటీల్లో ఓబీసీ విద్యార్థులకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ శుక్రవారం డిమాండ్ చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చొరవ తీసుకొని నేషనల్ లా వర్సిటీల్లో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల ప్రవేశాల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కోటా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో సగానికి పైగా జనాభా గల ఓబీసీలకు లా కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బూర శ్రీనివాస్, గోదా రవీందర్ పాల్గొన్నారు.



అడ్డగుట్టలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్



కంటోన్మెంట్: బోయిన్‌పల్లిలో ఎమ్మెల్యే శ్రీగణేశ్



బన్సీలాల్‌పేట్: దేవీనగర్‌లో ..



అడ్డగుట్ట: తిరంగ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాతో ర్యాలీ

వాడవాడలా మువ్వన్నెలా జెండా

మువ్వెల జెండాలతో వీధులన్నీ రంగుల మయంగా మారాయి. ఆయా డివిజన్లలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. వివిధ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల నేతలు, కాలనీ అసోసియేషన్లు, సంక్షేమ సంఘాల నేతలు జాతీయ జెండాలను ఎగురవేశారు.



బోయిన్‌పల్లి చౌరస్తాలో జెండావిష్కరణలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్





బన్సీలాల్‌పేట్: పద్మారావునగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో..



బన్సీలాల్‌పేట్: గాంధీ ఆస్పత్రి హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



అడ్డగుట్ట: జెండా వందనం చేస్తున్న రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ



బేగంపేట స్వామిరామానందతీర్థలో ఎమ్మెల్సీ వాణీదేవి



ఓయూలో విద్యార్థుల నృత్యాలు.



సనత్‌నగర్: కుందన్‌బాగ్ అపార్ట్‌మెంట్స్‌లో...



సనత్‌నగర్ బస్టాండ్‌లో.. కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి..



బేగంపేటలో..కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి..



జెక్‌కాలనీలో రాజా, శివారెడ్డి తదితరులు



రిమూట్‌తో మూడు రంగుల జెండాను ఆవిష్కరిస్తున్న ఓయూ వీసీ ప్రొ.కుమార్



బౌద్ధనగర్: వారాసిగూడ చౌరస్తాలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ



బౌద్ధనగర్: పార్శిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న నాయకులు



వివిధ వేషధారణల చిన్నారులతో ఎమ్మెల్యే పద్మారావు, కార్పొరేటర్ హేమ



బన్సీలాల్‌పేట్: బోలక్‌పూర్‌లో..



సీతాఫల్‌మండి చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్



గుడ్‌విల్ హోటల్ వద్ద జెండాకు వందనం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



సీతాఫల్‌మండిలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డిలు



అడ్డగుట్ట: సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థినులు



అడ్డగుట్ట: కమాండ్ షో చేస్తున్న ఆర్పీఎఫ్ బృందం



అడ్డగుట్ట: తల్లులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎస్‌సీఆర్ మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు వందన శ్రీవాత్సవ



తుకారాంగేట్ వెంకట్ నగర్లో బీజేపీ ఆధ్వర్యంలో ..



లాలాగూడలో ఎమ్మెల్సీ మిర్జా రెహ్మత్



అడ్డగుట్ట: శాంతినగర్‌లో ..



రెజిమెంటల్‌బజార్‌లో కార్పొరేటర్ దీపిక



గాంధీ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ రాజకుమారి



రసూల్‌పురా: కార్ఖానా పీఎస్‌లో ఏసీపీ రమేశ్, సీఐ అనురాధ తదితరులు



లాలాపేటలో..



రాంగోపాల్‌పేట్: జాతీయ పతాకంతో విద్యార్థుల ర్యాలీ

అట్టహాసంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



కృష్ణుడు, గోపికల వేషాధారణలో విద్యార్థులు



పద్మారావునగర్: సికింద్రాబాద్ బోలక్‌పూర్‌లోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషాధారణలో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనను పెంచి పోషించడానికి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

వివాహానికి వెళ్లి వచ్చేసరికి రూ.2 లక్షల మాయం

సనత్‌నగర్: బంధువుల ఇంట్లో వివాహానికి వెళ్లి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని రూ.2 లక్షలను దోచుకెళ్లిన సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట పైగా కాలనీలో నివాసం ఉండే సలీక్‌ఖాన్ (60) కుటుంబ సభ్యులంతా ఈ నెల 13న రాత్రి 8 గంటలకు ఇంటికి తాళం వేసి బంధువుల ఇంట్లో జరిగే వివాహానికి వెళ్లారు. తిరిగి అదే రోజు రాత్రి 11 గంటలకు ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులకు ఇంటి తాళాలు పగులగొట్టి, అలాగే లోపల ఐరన్ బీరువాను బలవంతంగా తెరిచినట్లుగా ఉంది. దీంతో వెంటనే బీరువాలోని వస్తువులను పరిశీలించగా రూ.2 లక్షల నగదు కనిపించలేదు. దీంతో బాధితుడి ఫిర్యాదుతో బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

16న క్రిష్ణస్వామి ముదిరాజ్ జయంతి



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

బన్సీలాల్‌పేట్: నగర మాజీ మేయర్ కొర్వి క్రిష్ణ స్వామి ముదిరాజ్ 132వ జయంతి వేడుకలను ఈ నెల 16న సికింద్రాబాద్ బోయిగూడ ముదిరాజ్ సంఘంలో నిర్వహిస్తున్నారు. బోయిగూడ ముదిరాజ్ భవన్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొర్వి క్రిష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకల అధ్యక్షులు జి. దివాకర్, దొడ్ల సదానంద్, శ్రీనివాస్, సురేందర్, శ్రీకాంత్‌లు మాట్లాడారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, అఖిల భారత ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ తదితరులు హాజరవుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా బోలక్‌పూర్ మేకలమండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ముదిరాజ్ క్రీడాకారులకు సన్మానిస్తున్నట్లు చెప్పారు. జయంతి వేడుకలకు నగరంలో పాటు తెలంగాణ లోని వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ముదిరాజ్‌లు హాజరవుతున్నారన్నారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు మన్మోహన్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.